# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 15, జులై 2023 8 పేజీలు


## మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమర్ సహదేవరావు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త*

జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి చేపట్టిన మన ఊరు మనబడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమర్ సహదేవరావు ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మన ఊరు మన బడి పనులకు సంబంధించి ఫోటో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

2 లో..

## ఎన్నికల నిర్వహణకు... సిద్ధంగా ఉండాలి

- 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి
- పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను కల్పించాలి
- మరణ ధ్రువీకరణ పత్రం ఉంటేనే ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18సం॥ల వయస్సు నిండి ప్రతి ఒక్కరు ఫారం 6ద్వారా తమ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఓటరు నమోదు జాబితా సవరణలు, తొలగింపుల కొరకు ఫారం 6,7,8 ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే ఇంటిలో 6 అంత కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్నట్లేయితే బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని, ఓటరు జాబితాలో తొలగించబడిన ఓటర్ల వివరాలను పున:పరిశీలన చేయాలని తెలిపారు. మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు ప్రక్రియలో భాగంగా మరణ ధృవీకరణ పత్రాలను పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీల నుండి తీసుకుని వివరాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి తొలగించాలని తెలిపారు.

## బాలల సంరక్షణకు ప్రతీ ఒక్కరు... పాటుపడాలి



- వారోత్సవాల వాహనాన్ని ప్రారంభించిన మంత్రి అల్లోల
- మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

బాలల సంరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని శాస్త్రినగర్‌లో గల మంత్రి క్యాంపు కార్యాలయంలో బాలల సంరక్షణపై ప్రచార వారోత్సవాల వాహనాన్ని శుక్రవారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలల సంరక్షణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, ఎంపిపి కె.రామేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ, పోలీసు అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

2లో...

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

2లో...













# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాది .కారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18సం॥ల వయస్సు నిండి ప్రతి ఒక్కరు ఫారం 6ద్వారా తమ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఓటరు నమోదు జాబితా సవరణలు, తొలగింపుల కొరకు ఫారం 6,7,8 ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే ఇంటిలో 6 అంత కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్నట్లేయితే బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని, ఓటరు జాబితాలో తొలగించబడిన ఓటర్ల వివరాలను పున:పరిశీలన చేయాలని తెలిపారు. మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు ప్రక్రియలో భాగంగా మరణ ధృవీకరణ పత్రాలను పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీల నుండి తీసుకుని వివరాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి తొలగించాలని తెలిపారు. రెండు, మూడు ఎపిక్ కార్డులు కలిగిన వారిని గుర్తించి ఓటరు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని,



ఇంటింటి సర్వే చేసి ఇంటి నంబర్లు పరిశీలించి నిజనిర్ధారణ చేసుకొని తొలగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్, దివ్యాంగులు, వృద్దుల కొరకు ర్యాంపు, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మూత్రవాలలు ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఓటర్ల సంఖ్య అధికంగా కేటాయించబడిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే సమీపంలో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల నిర్వహణ కార్యచరణ ప్రకారం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నిర్వహణ కొరకు బూత్ స్థాయి అధికారులకు ఎన్నికల నియమావళిపై శిక్షణ అందించాలని తెలిపారు. దివ్యాంగులు, వృద్దుల ఓటర్లు తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగిన కారణాలను తెలుసుకొని, పున:రుద్ధరణ కొరకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఈ.వి.ఎం వినియోగం తెలియజేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రతి నియోజకవర్గంలో సంచార అవగాహన కేంద్రాలను తగిన వసతులతో ఏర్పాటు చేయాలని, యాక్ పోలింగ్ నిర్వహించి ప్రజలకు ఈ.వి.ఎం., వి.వి.పాట్లు వినియోగ పద్ధతిని వివరించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటు మక్కు వినియోగం ఓటు నమోదు సవరణ, తొలగింపుల ప్రక్రియపై ప్రజల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమన్వయంతో స్పష్టమైన జాబితా తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలపి పోలింగ్ కేంద్రాలలో అగ్నిమాపక రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదులో భాగంగా 18సం॥లు వయస్సు నిండిన వారు తమ వివరాలు పమోదు చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫారం-6 ద్వారా ఓటు హక్కు నమోదు కొరకు ఒక్కరే ఎక్కువగా దరఖాస్తులు అందించారని, కొన్నింటిలో ఫోటోలు సక్రమంగా లేని కారణంగా సంబంధిత దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నాయని, దరఖాస్తులలో పొందుపర్చిన సమాచారం ప్రకారం సంబంధిత అభ్యర్థులను సంప్రదించి త్వరగా పరిష్కరించేందకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, ఎన్నికల డి.టి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు సిబ్బందిని ఆదేవించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అనుసరించాల్సిన విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతనంగా ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో నీరు నిల్వ ఉండ కుండా చూడాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటించి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట టైఫాయిట్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాలు మెదడు వ్యాపుతో పాటు ఇతర వ్యాధు లను అరికట్టడానికి ఎప్పటికప్పుడు అవస రమైన చర్యలు తీసుకో వాలని అన్నారు. గ్రామాల్లో ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసు కునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని దీని కోసం ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహించాలని ఆదే శించారు.




ఎక్కువగా నీళ్లు నిల్వ ఉండే చోట మత్స్యశాఖ ఆధ్వర్యంలో గంబుసియా చేపలు పెంచడం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. వ్యాధుల నివారణ కోసం పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారులు, బీసి సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలి

**- వారోత్సవాల వాహనాన్ని ప్రారంభించిన మంత్రి అల్లోల**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :**బాలల సంరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని శాస్త్రినగర్‌లో గల మంత్రి క్యాంపు కార్యాలయంలో బాలల సంరక్షణపై ప్రచార వారోత్సవాల వాహనాన్ని శుక్రవారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలల సంరక్షణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, ఎంపిపి కె.రామేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్య నారాయణ, పోలీసు అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## వాణిజ్య సముదాయ భవన నిర్మాణాలకు మంత్రి, కలెక్టర్ శంకుస్థాపన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఎఎంసి మార్కెట్ కమిటి నిధుల నుంచి 60 లక్షలతో 8 వాణిజ్య దుకాణాల సముదాయ భవనాలు నిర్మించడానికి దేవాదాయశాఖ మంత్రి ఇందక్రరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిదంఇ. అనంతరం జిల్లాలో నూతనంగా నిర్మించబడుతున్న వైద్య కళాశాల, పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారకు. నర్సాపూర్(జి)లో హరిత నర్సరీని జిల్లా పాలనాధికారి, మంత్రి, అటవీశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు

## మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి చేపట్టిన మన ఊరు మనబడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమర్ సహదేవరావు ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మన ఊరు మన బడి పనులకు సంబంధించి ఫోటో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మహత్మా గాంధీ ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న పనులు ఆలస్యం చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. త్వరగా వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తికాని పాఠశాలల మరమ్మతులు పూర్తిచేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమాపై అవగాహన కార్యక్రమం

దహెగాం,ప్రభాతవార్త



దహెగాం మండలంలోని రాళ్లగూడ గ్రామంలో ఏఈఓ లక్ష్మి రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బ:గా ఏఈఓ మాట్లాడుతూ కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన వారు అందరూ రైతు భీమాకి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రైతు భీమాలో నమోదైన పట్టదారు యొక్క నామిని మరణించిన, ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు చేసుకున్న ఏ కారణం చేతనైనా నామినిని మార్చాలనుకున్న దానికి కావలసిన డాక్యూమెంట్స్ జిరాక్స్ కాపీలను మీ క్లస్టర్ ఏఈఓలను సంప్రదించి పట్టాదారు స్వయంగా వచ్చి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపుల ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదు

**- స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారడం సిగ్గుచేటు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

మున్నూరుకాపుల గౌరవాన్ని మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాదాల వద్ద తాకట్టు పెట్టడం సిగ్గుచేటని మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ దశరథ రాజేశ్వర్, మాజీ కౌన్సిలర్ పోడెల్లి గణేష్‌లు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన అప్పాల గణేష్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని విమర్శించారు. తన భూములు కాపాడు కునేందుకు బీఆర్ఎస్‌లో చేరారని ఆరోపించారు. నిర్మల్ నియోజకవర్గంలో రెండవ ఓటు బ్యాంకు కలిగిన మున్నూరుకాపుల ప్రతిష్టను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



మున్సిపల్ చైర్మెన్‌గా పనిచేసిన సమ యంలో రాజకీయంగా దెబ్బ తీసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చెంతకు చేరడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న మున్నూరు కాపులను మంత్రి ఓటు బ్యాంకుగా వాడు కుంటు న్నారని ఆరోపించారు. పార్టీలో ఉన్న నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి బొల్లోజు నర్సయ్య, నాయకులు నాందేవు చిన్ను, పూదరి అరవింద్, పడాల శ్రీనివాస్, ఈటెల శ్రీనివాస్, గడ్డింటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన రామారావు పాటిల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తానూర్ మండలంలోని బోర్గావ్ గ్రామానికి చెందిన తానూర్ ఎంపిపి మంజులా సురేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముధోల్ భాజాపా నాయకులు పవార్ రామారావు పాటిల్ వారిని పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని కోలుకునేంత వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఎనుమొల్ల జ్ఞానేశ్వర్‌ని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వీరితోపాటు గన్నోర ఎంపిటిసి లక్ష్మినారాయణ, భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్, జౌల(కె) మాజీ సర్పంచ్ చక్రధర్ పటేల్, తానూర్ శివాజీ పటేల్, టెంబుర్ శంకరన్న, ఎల్వి లక్ష్మణ్, ఆర్.బాలాజీ, ప్రకాష్, గణేష్, గంగాధర్, బి.బాలాజీ, ఆర్.లక్ష్మణ్ వీరేష్, రఘు పటేల్, తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్‌లో కన్నుల పండువగా మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్‌లో శుక్రవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పండుగ ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. పచ్చని పంటపొలాల మధ్య వెలిసిన అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. గంగపుత్రులు సంఘం వారు గొల్లెనలతో ప్రదర్శన చేస్తూ ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ వెళ్లి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కుల సంఘాల వారు రైతులు పూజలు చేసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆరోగ్యాలు బాగుండాలని కోరుకుంటూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, కౌన్సిలర్ పరిమి లత సురేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు అల్వాల శ్రీనివాస్, సభ్యులు కొట్టెకోల నర్సయ్య, గడుదాసు రవిచరణ్, గంగరాజు, బిల్ల శంకర్, బోగు సురేందర్, గంటసాల గంగాధర్, కట్ట రాజలింగు, జోగు రాజేశ్వర్, బోగు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేస్తామని చెప్పి ఇచ్చిన మాటను తప్పిన చేతకాని సీఎం కేసీఆర్

**- బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్‌రావు పటేల్**

*కుభీర్, ప్రభాతవార్త :*



రైతుల రుణమాఫీ చేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తయినా రుణమాఫీ మాట ఊసెత్తని చేతకాని సీఎం కేసీఆర్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుప బోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బ్రహ్మేశ్వర్ తాండ, చొక్క నాయక్ తాండ, నందుపాడు తాండ, సేవదాస్ నగర్ తండాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ఆలయాలను సందర్శించి గ్రామాలలోని ప్రధాన చౌరస్తాలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రతీ ఇంటి గడప గడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో పాటు రైతులకు అందిస్తున్న సబ్సీడీలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎంపిపి యోగిత కమలేష్, నాయకులు శివలింగు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నూతన డీఎస్పీగా ఎ.గంగారెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ నూతన డీఎస్పీగా ఎ.గంగారెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎల్.జీవన్‌రెడ్డి హుజురాబాద్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం రోజు క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్‌కి నూతన డీఎస్పీ గంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.

## రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెడ్మబొజ్జు పటేల్**

*కడెం, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణను చూసి ఓర్వలేకనే రేవంత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడమ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని టిపిసిసి ప్రధానకార్యదర్శి బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబి ంచడం శుభపరిణామం అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను రైతు యూత్ డిక్లరేషన్‌లను ప్రజలకు వివరించాలని నాయ కులను, కార్యకర్తలను కోరారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై కావాలనే రాజకీయ కుట్రతో తప్పుడు ఆరోపణలు చేస్తూ దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమానికి చిరునామా బీఆర్ఎస్ ప్రభుత్వం

**- బీఆర్ఎస్ నాయకులు బాదావత్ పూర్ణచందర్ నాయక్**

*కడెం, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం నాయకుడు బాదావత్ పూర్ణచందర్ నాయక్ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోకి రాగానే యువకులంతా ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులంతా డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పర్యటన చేస్తూ గడప గడపకు వెళ్లి అందరిని పలకరించారు. ఈ సందర్భంగా పూర్ణ చందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ పార్టీయే అని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. అనంతరం నిరుపేద మహిళ అయిన నేదూరి ఆశమ్మ ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంగు వెంకన్న, సత్తన్న, షేక్ అన్వర్, నబి, పూర్ణచందర్ నాయక్, యువసేన సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన చెక్‌డ్యాంలను నిర్మించాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్ పట్టణంలోకి అడవి నుంచి వస్తున్న వరదనీరు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, సంబంధిత అధికారులతో కలిసి అడవి ప్రాంతంలో ఉన్న చెక్‌డ్యాంలను పరిశీలించారు. నూతనంగా మరికొన్ని ఏర్పాటుచేస్తే వరదముప్పు తగ్గుతుందని నూతనంగా నిర్మించబోయే చెక్‌డ్యాం ఏర్పాటుకు స్థలాలను అధికారులు పరిశీలించారు. వరదలకు తెగిపోయినటువంటి వాటికి మరమ్మత్తులు చేయించాలని అధికారులను అంకం రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మనోహర్, ఎమ్మార్వో రాజమోహన్, ఎఫ్ఆర్ఓ వినయ్ కుమార్, ఎంపిడివో మల్లేశం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా దేవాలయంపై రాజకీయ మరకలు

**-దాతలమంటూ కొందరి పెత్తనం**
**-రెండు మూడు ట్రస్టులతో రిజిస్ట్రేషన్లు**
**-వసూలు చేసిన డబ్బులు ఎవరి దగ్గర**

<u>బెల్లంపల్లి, ప్రభాతవార్త</u>

బెల్లంపల్లి మండలం బుధ గెస్ట్ హౌస్ సమీపంలో శిరిడి సాయిబాబా దేవాలయం 1197లో నిర్వాహకుడు ఇస్మాయిల్ నిర్మించిన దేవాలయం ఎంతో మహిమాన్విత దేవాలయంగా పేరు గాంచింది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా సరైన నిర్వహణ లేక కొందరు దాతలు తాము డబ్బులు ఇచ్చామంటూ దేవాలయంలో అనేక నిధులు వసూలు చేసి వారి వద్దే పెట్టుకుంటున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. బెల్లంపల్లిలోని ఈ షిరిడి సాయి బాబా దేవాలయంలో ప్రతి గురువారం అన్నదానం, అదేవిధంగా



ప్రత్యేక పూజలు నారాయణ సేవ అనేక కార్యక్రమాలు ఎంతో శోభన మాయంగా జరిగేవి. ప్రతి గురువారం వందలాదిమంది భక్తులు సాయి బాబా దేవాలయంలో సాయిబాబాను దర్శించుకొని మొక్కులు చెల్లించుకొనడానికి బార్లు తీరేవారు కానీ గత కొన్ని రోజులుగా దేవాలయంలో జరుగుతుననంన అంతర్గత పోరు విభేదాలతో గుడికి భక్తులు రావడం చాలా తగ్గిపోయింది. అంతేకాకుండా కొందరు రాజకీయ నాయకులు కొందరు పెద్ద ప్రజా ప్రతినిధుల పేర్లు చెబుతూ వారిని అడ్డం పెటుప్టకొని మరికొన్ని కమిటీలను ఏర్పాటు చేసి, ఒకే దేవాల యంపై రెండు నుండి మూడు ట్రస్టులు ఏర్పాటు చేసుకొని ఎవరికి వారే చలామణి అవడం జరుగుతుంది. దేవాలయంపై ఉన్న పేరును నాశనం చేస్తూ బ్రస్టు పట్టించే పరిస్థితి నెలకొంది. లక్షలాది రూపాయలు జమచేసి అవి ఎవరి దగ్గర ఉన్నాయి అనే విషయం తెలియకుండా వారి వారే అంతర్గత విభేదాలతో, దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగి స్తున్నారు. ఇప్పటికైనా షిరిడి సాయిబాబా దేవాల యంలో గతంలో ఉన్న వైభవాన్ని తిసుకు రావడానికి అందరూ ఏకమై ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులు కోరుకుంటున్నారు.

# డీఎస్సీ 2023 ఉపాధ్యాయుల పాత పెన్షన్ గురించి పట్టించుకోరా సార్

**చేయని తప్పుకు శిక్ష ఇంకెనాళ్లు...?**

<u>బెల్లంపల్లి, ప్రభాతవార్త</u>

తెలంగాణ మలిదశ పోరాటంలో ఎన్నో ఉద్యమాలు, ధూంధాంలు, వంటవార్పులు, రిలే నిరాహార దీక్షలు, మానవహారాలు, ధర్నాలు, రాస్తా రోకోలు ఇలా దశాబ్ద కాలం పాటు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత కష్టాలన్ని తీరిపోతాయనుకున్నారు. ప్రాంతం వారే పాలకులు అవుతున్నారు. కాబట్టి, వడ్డించే వాడు మనవాడు లయితే బంతిలో ఏ వరుసలో ఉన్న భోజనానికి ఢోకా ఉండదన్న అందంగా బతుకులు మారుతాయి అని భావించిన ఉద్యోగులకు చిక్కుల చుక్కులు పట్టపగలే కనిపిస్తున్నాయి. అనిపిస్తుంది. ఎంప్లాయ్ ఫ్రెండ్లి సర్కారు ఉద్యోగ సంఘాలకు మధ్య వారధులు లేకపోవడం వల్లనో లేదంటే సంఘ నాయకులు ఉద్యోగుల సమస్యల్ని పాలకులకు తెలియజేయకపోవడం వల్లనో, ప్రభుత్వ శాఖల అధిపతుల అలసత్వం వల్లనో, లేదంటే పాలకులకు ఉద్యోగుల సమస్యలను తీర్చాలనే చిత్తశుద్ధి లేకనో తెలియదు కానీ వేల మంది ఉద్యోగులను కలవర పెడుతే, కంటి మీద కునుకు లేకుండా, అభద్రతా భావానికి గురి చేస్తూ, ఆందోళన కలిగించే సమస్యలను సైతం నెలల తరబడి నానుస్తూ ఉన్న ఉదంతాలు చూస్తుంటే, రోమ్ నగరం తగులబడిపోతుంటే పిడేలు వాయిస్తున్న నీరో చక్రవర్తిని తలపించే చర్యలు గుర్తు కొస్తున్నాయి.ఆ వివరాలను పరిశీలిస్తే ఢిల్లీ03/09/2020 పంజాబ్ 27/05/2021 కర్నాటక 06/08/2021,





గోవా(04/05/2023), జార్ఖండ్(31.03.2023) ప్ా ం ా ్య న ా ( 0 8 / 0 5 / 2 0 2 3 ఉత్తరాఖండ్(19/05/20230 వంటి రాష్ట్రాలు ఇప్పటికే అమలు పరుచగా ఇంకా కొన్ని రాష్ట్రాలు ఈ దిశగా ఇప్పటికే చర్యలు మొదలు పెట్టినట్లు సమాచారం ఇంకా కొన్ని రాష్ట్రాల నుండి ఏ విధమైన స్పందన లేకపోయే సరికి అనుబంధంగా 25011/02/2021 ఏఐఎస్-2 మరో మారు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే అనుబంధ ఉత్తర్వుల్లో ఇప్పటి వరకు ఆ ఉద్యోగుల ఖాతాలో జమ చేసిన డబ్బులను రాష్ట్ర వాటాలను సంబంధిత రాష్ట్రాలకు, ఉద్యోగుల డబ్బులను వారి జి.పి.ఎఫ్ ఖాతాలలో జమ చేయగలమని తెలిపారు. దేశంలోనే ఉద్యోగులకు స్వర్గదామంగా విరాజిల్లుతూ, దేశంలోనే అత్యధిక జీతాలతో, పూర్తి సౌకర్యాలతో ఉద్యోగులకు అన్ని విలాసాలు అందిస్తున్న బంగారు తెలంగాణ సర్కార్ మాత్రం ఈ విషయంలో మీన మేషాలు లెక్కించడంలో ఆంతర్యం ఎవ్వరికి బోధపడటం లేదంటూ ఉద్యోగ వర్గాలు ఆందోళన బాట పట్టడానికి సమాయత్తమవుతున్నాయి. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గములను ఏర్పాటు చేసుకుని, ఉద్యోగ సంఘాల నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు మెమోరాండంలు సమర్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి మా మొర వినిపించమని ప్రాధేయపడుతూనన్రు. ఈ సందర్భంగా వారు ప్రభత్వు అధికారులను, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధలును మాత్రమే గాక ప్రభుత్వానికి పలు సందర్భాల్లో మద్దతు తెలిపాన ఎం.ఐ.ఎం.నేత అక్బరుద్దీన్ ఓవైసీ వారి కేంద్ర కార్యాలయంలో కలిసి వారి మద్దతును కూడా కట్టారు. వామ పక్ష నేతలైప తమ్మినేని వీర భద్రం, కె.సాంబశివరావు కలిసి వారికి సమస్యలను వివరించగా వారు కూడా సమస్య పరిష్కరించాలి అని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ విధంగా 2003 డి.ఎస్.సి ఉపాధ్యాయులు పాఠశాల పని దినాల్లో పనిచేస్తూనే సెలవు దినాల్లో ప్రతినిధ్యములు చేస్తూ ప్రభుత్వమును ఒప్పించేందుకు ప్రతీ గడప తొక్కుతున్నారు. మొత్తం మీద వారు ఎక్కని గడప లేదు మొక్కని దేవుడు లేడు అన్న చందంగా సెలవు రోజుల్లో వారి కార్యచరణకు తక్షణం ఏ విశమైన ఆర్థిక భారం తలెత్తకపోగా సదరు ఉద్యోగుల ప్రావిడెంట్ ఖాతాలలో ఉన్న 2000 కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానాకి చేరుతాయి. సమీప భవిష్యత్‌లో సాధారణ ఎన్నికలను ఎదుర్కొనవలసిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆశలను తీరుస్తుందని ఉద్యోగ లోకం కొండంత ఆశతో ఉంది, ఇంతకు ముందు సి.పి.ఎస్ ఉద్యోగులకు కల్పించిన ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలు సైతం, కేంద్ర ప్రభుత్వం చేసిన ఉత్తర్వుల ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించిన దరిమిలా ఈ సారి కూడా 22.12.2003 కన్నా ముందు నోటిఫై అయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్‌ను అనువర్తింపజేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని ఆశిద్దాం.

# ఎస్సార్పీ 1 గనిని తనిఖీ చేసిన డీఎంఎస్ ఇన్స్‌పెక్టర్

<u>నస్పూర్, ప్రభాతవార్త</u>

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఇన్స్‌పెక్టర్(మెకానికల్) ఎం. అరుముగమ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎం.అరుముగమ్ గనిలో మ్యాన్ రైడింగ్ సిస్టమ్ పనితీరును పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గనిలో మ్యాన్ రైడింగ్ సిస్టమ్ భద్రత, పనితీరు బాగుందని, మ్యాన్ రైడింగ్ మెయింటెనెన్స్ ఫిట్టర్ ఎనగందుల వెంకట నారాయణ అభినందించి వెయి రూపాయల నగదు బహుమతి అందజేసి, శాలువాతో సత్కరించారు. తన సర్వీసులో ఇప్పటివరకు చేసిన సృజనాత్మకత కలిగిన ఉత్తమ




ఉద్యోగులలో ఎనగందుల వెంకటనారాయణ నాలుగవ వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఎస్వోటు జియం రఘుకుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్ రావు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరాంపూర్ గ్రూప్ మైన్స్ ఏజెంట్ గోపాల్ సింగ్, గని మేనేజర్ విజయ్ కుమార్, శ్రీరాంపూర్ గ్రూప్ ఇంజనీర్ సాంబశివ రావు, సేఫ్టీ ఆఫీసర్ రాజేష్ బాబు, ఫిట్ ఇంజనీర్ శంకరయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## బీసీ జనగణనను తక్షణమే చేపట్టాలి

<u>నస్పూర్, ప్రభాతవార్త</u>




కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం బీసీ జనగణనను తక్షనమే చేపట్టి జనాభాకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లు పెంచాలని బీసీ ఐక్య వేదిక నాయకులు కోరారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ ఐక్య వేదిక నాయకులు వడ్డేపల్లి మనోహర్, రంగు రాజేశంలు మాట్లాడుతూ బీసీ జనగణన సాధన కోసం ఈ నెల 16న మంచిర్యాల ఐబీ చౌరస్తాలో నిర్వహించ తలపెట్టిన నిరసన దీక్షను జిల్లాలోని బీసీ వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీసీ జనగణనకు రాజకీయ ఏకాభిప్రాయం ఉందని కొన్ని రాష్ట్రాల అసెంబ్లిలో ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేసినట్లు తెలిపారు. దేశంలో కోళ్లకు, మేకలకు లెక్కలు ఉండగా బీసీ జనాభా ఎంతో తేల్చడానికి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. 2014 ఎన్నికల సమయంలో బీసీ జనాభా లెక్క ఇస్తామని బిజేపి పార్టీ హామీ ఇచ్చిందని అగ్రవర్ణాల ఒత్తిళ్ల కారణంగా కేంద్రంలోని మోడి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల మల్లయ్య, రాజన్న యాదవ్, సము రాజన్న, గరిగ స్వామి, పాక వెంకటేశ్వర్లు, అంజన్న, జక్కుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ

<u>నస్పూర్, ప్రభాతవార్త</u>



రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నస్పూర్ పట్టణంలోని తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రఘునాథ్ వెరబెల్లి స్కూల్ కిట్లు(బ్యాగ్, నోట్ బుక్స్), జామెట్రీ బాక్స్) అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సహించడానికి తమ వంతు సహాయంగా విద్యార్థులకు 2014 నుంచి ప్రతి ఏడాది స్కూల్ కిట్లు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ ఫౌండేషన్ తరుపున విద్యతో పాటు క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ఈ స్కూల్ కిట్లు పంపిణీ మంచిర్యాల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల సదానందం, తిప్పని భీమయ్య, కుర్రే చక్రీ, సమ్రాజ్ రమేష్, కొండ వెంకటేష్, రాజమల్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

<u>నస్పూర్, ప్రభాతవార్త</u>



నస్పూర్ పట్టణంలోని సీసీసీ సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు అనురాధ,కల్పన, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :*



జిల్లాలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ , సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించనున్న నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు గల వారికి అల్బెండోజోల్ 400 ఎంజి మాత్రలను నులిపురుగుల నివారణకై అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మాత్రలు అందించాలని, , వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకష్ణ, జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### ... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :*

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుకాణాలు,హోటళ్లు, పరిశ్రమలలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలని 14 సంవత్సరాల లోపు పిల్లతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఇటుకలు తయారీ, స్టోన్ కంపెనీలు, క్రషర్ కంపెనీలలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో



చేర్పించి విద్యను అందించాలని, ఆ దిశగా బాలల రక్షణ కమిటి సభ్యులు కృషిచేయాలని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు ర్పత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడికి దూరంగా ఉన్న పిల్లలు మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన టాస్క్ టీచర్ ఎడ్యుటైన్ శిక్షణ

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*




జిల్లా అధ్యాపకుల కోసం ప్రాథమిక ఐటి నైపుణ్యాలు 21వ శతాబ్దపు టీచింగ్ స్కిల్స్ పై నిర్వహించిన సమగ్ర శిక్షణ ముగిసింది. శుక్రవారం జిల్లా కేంద్రం లో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈఓ అశోక్‌ను, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ ఉదయబాబును ఎడ్యుకేషన్ సిబ్బంది సన్మా నించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఈనెల 10 నుండి 14 జూలై వరకు నిర్వహించబడిన ఈ శిక్షణ, బోధన అభ్యాసన ప్రక్రియలో సాంకేతికను సమర్థవంతంగా అనుసంధానించడానికి బోధాన విధానాలను మెరుగ పర్చడానికి అవసరమైన జ్ఞాం, నైపుణ్యాలతో ఉపాధ్యాయులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 50 ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొన్నారని అన్నారు.

# ఎన్ఐటి పంజాబ్‌లో సీట్ సాధించిన జిల్లా విద్యార్థిని

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*

ఎన్ఐటి పంజాబ్‌లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థిని కుమ్రా పద్మకు సీటు లభించిందిన శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి నివాసంలో జైనూర్ మండలం రాసిమెట్ట గ్రామానికి చెందిన పద్మను ఎన్ఐటిలో సీటు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ముస్లీం సోదరులను కలిసిన బిఎస్పి చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్


*కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :*



బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఐషా మసీద్, అమెరా మసీద్, కౌసర్ మసీద్‌లకు వెళ్లి ముస్లీం సోదరులను , పెద్దలను కలిసి వారి సాదక బాదలను తెలుసుకొని బహుజన రాజ్యంలో ముస్లీం మైనార్టీ సంక్షేమం కొరకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి బీఎస్పి అభ్యర్థి అయిన నున్న సిర్పూర్ నియోజకవర్గం నుండి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కమిటి కార్యదర్శి అర్షద్ హుస్సేన్ పట్టణ అధ్యక్షులు నక్క మనోహర్, సెక్టార్ అధ్యక్షులు షకీర్, ఖాజా భాజయ్, యాకుబ్, కరీం, అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ పంటలు నమోదు చేసుకోవాలని

*దహెగాం ,ప్రభాతవార్త :*



రైతులందరూ తాము పండించే పంటలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. దహెగాం మండలం లోని పలు గ్రామాల్లో శుక్రవారం రైతులు పండించే పంటలను పరిశీలించారు. రైతులు పంటలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఓ మాట్లాడుతూ రైతులు పంటలను నమోదు చేసుకోవాలని పంటలను కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉంటారని, పంటలు దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం నుండి మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెన్నెల, రైతులు నగేష్, విఘ్నేష్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

*దహెగాం,ప్రభాతవార్త :*



దహెగాం మండలంలోని ఐనం గ్రామానికి చెందని ఒక వివాహిత కడుపునొప్పి భరించలేక మృతిచెందినట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఐనం గ్రామానికి చెందిన చందాన్కడే సౌజన్య (23) వారం రోజుల క్రితం కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో ఉంటున్న తన పెద్దమ్మ నౌగాడే సుశీల ఇంటికి వెళ్లిందని అక్కడ కడుపునొప్పి వచ్చిందని కడుపునొప్పి భరించ లేక బుధవారం పెద్దవాగులో దూకి మృతిచెందిందని ఆమె మృతదేహం గురువారం లబ్యమైందని తెలిపారు. మృతురాలి భర్త సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ః సనత్ కుమార్ తెలిపారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాం ఆడోద్దు

### .... కెరమెరి జడ్పిఎస్ఎస్ పాఠశాలలో పురుగుల అన్నం

*కెరమెరి ,ప్రభాతవార్త :*



విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సతీష్ అన్నారు. శుక్రవారం కెరమెరి మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గత వారం రోజులుగా విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడికి పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. పురుగుల అన్నం తినలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యా సంవత్సరం మొదలై నెలన్నరగడుస్తున్నప్పటికి పుస్తకాలు దుస్తులు అందించలేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి జిల్లాలోని పాఠశాలలపై వసతి గృహాలపై దృష్టి సారించి సమస్యలను పరిషక్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూమేష్, ఉపాధ్యాక్షులు జాఫర్, కమిటి సభ్యులు నితీష్, రామ్‌చందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని , ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న ఎరువుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అభివృద్ధి పర్చడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విడో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మండల వ్యవసాయాధికారి ఖాదర్ హుస్సేన్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రహ్లాద్, రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## పంచాయతీ కార్మికుల సమస్యలు

# పట్టించుకోలేని చేతకాని ప్రభుత్వం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులు గత తొమ్మిది రోజులుగా శాంతి యుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులు మండల అధ్యక్షుడు తరుడి గంగన్న అధ్యక్షతన చేస్తున్న సమ్మెకు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెను విచ్చిన్నం చేసే కుట్రలు రాష్ట్ర ప్రభుత్వం చేయడం దుర్మార్గమన్నారు. జీఓ నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానంతో వారి కడుపు కొట్టాలని చూడడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రోడ్డ రాజశేఖర్ మాదిగ, తరుడి ప్రవీణ్, కార్మికుల మండల బాధ్యులు గంగన్న, బి. గంగన్న, బొజ్జ నరేష్, సుంకం రాజేశ్వర్, వినోద్, పోచ్చన్న, విలాస్, రాజు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువులో మెరుగు పడాలి

**-కాంప్లెక్స్ హెచ్ఎం వై వినోద్‌రెడ్డి**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ప్రతి విద్యార్థి చదువులో మెరుగు పడాలని కాంప్లెక్స్ హెచ్ఎం వై వినోద్‌రెడ్డి కోరారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో గల పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులను కూడికలు తీసివేతలు ఎక్కాలు చదువు పట్ల ఎలా ఉన్నారో తెలుసుకోవడానికి ఒక్కొక్కరిని చదవమని వారి గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా పిల్లలను పాఠశాలలో ఏమైన సమస్య ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులను ఆ విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేనే లేకుంటే అనే పాట సీడీ ఆవిష్కరణ

**-హాజరైన జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్**



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఖానాపూర్ నియోజక వర్గం ఉట్నూర్ పట్టణంలో శ్రీనిజ శ్రీనిధి ప్రోడక్షన్స్ ఆధ్వర్యంలో నేనే లేకుంటే అనే వీడియో సీడీ రిలీజ్ ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సలీముద్దీన్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మకీ సీతారాం, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, వీఆర్ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల ఆడెళ్ళ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్,దావుల రమేశ్; బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాటం రమేశ్, యువజన నాయకుడు ప్రభాస్ నాయక్, రవికిరణ్ డ్యాన్స్ మాస్టర్, కామేరి రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు, వికలాంగులకు ఎప్పుడు తోడుగా ఉంటా

**-బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
విద్యార్థులకు, వికలాంగులకు ఎప్పుడు తోడుగా ఉంటానని బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో శుక్రవారం పేద విద్యార్థుల ఆర్టీసీ పాసుల కోసం దేవాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా రూ.5వేలు వికలాంగుల కోసం, నిరుపేద విద్యార్థులకు సాయం చేయాలనే ఆలోచనలతో ఆర్టీసీ అధికారులకు తగిన సహాయం అందజేశారు. గ్రామ విద్యార్థులకు, వికలాంగులకు ఎప్పుడు నేను తోడుగానే ఉంటానని బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్వకలి మోహన్, నవీన్, అశోక్, సంతోష్, ఆర్టీసీ నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల ధర్నా జయప్రదం చేద్దాం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 17న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. స్వామి, వి.అశోక్‌లు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ పట్టణంలోని పలు గురుకుల పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకుల పాఠశాలల్లోకూడా ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న నిర్వహించే జిల్లా స్థాయి ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## డాక్టర్ రవికిరణ్ యాదవ్ సేవలు అభినందనీయం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
జిల్లాలో డాక్టర్ రవికిరణ్ యాదవ్ సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి నారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ రవికిరణ్ యాదవ్ జన్మదినం సందర్భంగా సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ట్రస్ట్ సభ్యులు కేక్ కట్ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా నోటు బుక్‌లు, పెన్నులు, పెన్సిలు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి నారాయణ ట్రస్ట్ సభ్యులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ.కార్యక్రమంలో ఎంపీటీసీ చంటి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పద్మాకర్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, వెంకట్‌రమణ, సాయి వైకుంఠ ట్రస్టు సభ్యులు జంగా ఆశన్న యాదవ్, మట్ట శ్రీనివాస్‌యాదవ్; నర్రా నవీన్‌యాదవ్; కాడిగిరి రామన్నయాదవ్, మేకల రవికాంత్ యాదవ్, జక్కుల రవీందర్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె

**-ట్రాక్టర్ డ్రైవర్‌గా ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు**

**ఉట్నూర్, ప్రభాతవార్త:**
సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మెబాట పట్టారు.ద ఈంతో ఘన్పూర్ గ్రామ పంచాయతీలోని అనుబంధ గ్రామంలో అపరిశుభ్రత వాతావరణ నెలకొంది. దీంతో ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు ట్రాక్టర్‌తో చెత్తను తరలించారు. సర్పంచ్ పంద్ర లత గ్రామ వీధుల్లో తిరుగుతూ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు. శుక్రవారం సంభూగూడ, చింతగూడ, కల్లూరుగూడెం వీధుల్లో నెలకొన్న చెత్తను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు ఎంపీపీ, సర్పంచ్ సూచించారు.

## యువతులు చెడు దారిలో వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలి

**-ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెందూర్ ప్రభాకర్**



ఉట్నూర్, ప్రభాతవార్త: యువతులు చెడు దారిలో వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెందూర్ ప్రభాకర్ అన్నారు. ఉట్నూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఉట్నూర్ సీవిల్ జడ్జి దుర్గారాణి హాజరై మాట్లాడారు. బయట సమాజంలో ఎలా అప్రమత్తంగా ఉండాలని యువతులకు వివరించారు. ప్రేమ వివాహాలు ఇతర వ్యవహారాలు ఎవరు పెట్టుకోకూడదని, తల్లిదండ్రులు పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరూ జాగ్రత్తగా చదువుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుండ మల్లేష్ మెమోరియల్ ట్రస్ట్‌ను ప్రారంభించిన ప్రముఖులు

**-మహిళా సాధికారత విద్యా ఉపాధికి పెద్దపీటవేస్తామన్న చైర్మన్ సమత**

**-మెమోరియల్ ట్రస్టు లోగోను ఆవిష్కరించిన రమేష్ రాథోడ్, బోడ జనార్ధన్**



**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

అమరజీవి గుండ మల్లేష్ మెమోరియల్ ట్రస్ట్‌ను మాజీ మంత్రి వర్యులు బోడ జనార్ధన్, మాజీ పార్లమెంటు సభ్యులు రమేష్ రాథోడ్‌లు శుక్రవారం బెల్లంపల్లి సింగరేణి కళావేదికలో ప్రారంభించారు. అమరజీవి గుండా మల్లేష్ మూడో జయంతి సందర్భంగా సింగరేణి కళావేదికలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ లోగోను ఆవిష్కరించి ఆ ట్రస్ట్‌కు చైర్మన్‌గా ఉన్నటువంటి గుండ మల్లేష్ కుమార్తె గుండ సమతకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అమరజీవి గుండ మల్లేష్ మూడో జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ గుండ మల్లేషన ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థని కీర్తించారు. అనుక్షణం ప్రతి నిమిషం ప్రజల కోసం పరితపించిన ప్రజల మనిషి గుండ మల్లేష్ నీతికి, నిజాయితికి, నిబద్ధతకు నిలువెత్తు రూపమని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా తన జీవితకాలం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి విలువలతో జీవించి మహోన్నత వ్యక్తని, శత్రువును సైతం ప్రేమించే గొప్ప మనస్సున్న వ్యక్తి కాబట్టే అజాత శత్రువుగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. నాలుగు మార్లు శాసన సభ్యుడిగా గెలిచి ఆసిఫాబాద్, బెల్లంపల్లి నియోజకవర్గాల అభివృద్ధిలో తనదైన ముద్రను వేసుకున్నారని తుది శ్వాసప విడిచే వరకు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కొరకే జీవించారని వివరించారు. చనిపోయే గంట ముందు కూడా ప్రజా సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి తిరిగి వస్తూ ప్రజల మధ్యనే కుప్పకూలిపోయారని ఇలా తుది శ్వాస వరకు ప్రజల శ్రేయస్సు కోసం పరితపించిన గుండ మల్లేష్ భౌతికంగా దూరమై మూడు సంవత్సరాలు అవుతున్న ఇంక ప్రజల గుండెల్లో సజీవంగానే ఉన్నారన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కావాలని, ఈ ప్రాంతం విద్యా వైద్యంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన మా తండ్రి ఆశయ సాధన కోసం ఆయన పేరిట ఈ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని గుండా సమత తెలిపారు. గుండ మల్లేష్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, స్కిల్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, విద్య, వైద్యం, అన్నర్తులకు చేయూతలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సంజీవ, మాజీ శాసనసభ్యులు అమరాజుల శ్రీదేవి-రాజేశ్వర్, ఎం.సి.పి.ఐ.యు కేంద్ర కమిటీ సభ్యులు సబ్బని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ కాంపెల్లి ఉదయ్ కాంత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు న్యాతరి స్వామి, ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీవుల్లా ఖాద్రీ, సిపిఐ రాష్ట్ర నాయకులు చిప్ప నర్సయ్య, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పుల్లల రవికుమార్, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ రాష్ట్ర కౌన్సిలన సభ్యులు బొల్లం పూర్ణిమ, సిపిఐ పట్టణ కార్యదర్శి దాసరి శ్రీధర్, మాల మహానాడు సంఘం రాష్ట్ర కార్యదర్శి సొల్లు లక్ష్మీ, తెలంగాణ అమరుల ఐక్య సాధన సమితి అధ్యక్షులు ఈడుగు రంజిత్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, బిజేపి రాష్ట్ర నాయకులు పాల్వాయి హరీషన, ఆత్మ రాంనాయక్, శ్రీకాంత్, ఆసీఫాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-వేతనాల జీవోను ప్రభుత్వం గెజిట్ చేయకుంటే మరో పోరాటం తప్పదు -కోల్ ఇండియా కమిటీ వేతనాలు చెల్లించాలి**

**-జిల్లా కలెక్టర్ ఆఫీస్ ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. -దూలం శ్రీనివాస్ కాంటాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి**




**మంచిర్యాల, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జీవో నెంబర్ 22 గెజిట్ చేసి, అమలు చేయాలని మంచిర్యాల జిల్లాలోని సంగరేణి కాంట్రాక్ట్ కార్మికులు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకు ముఖనయ అతిథులుగా దూలం శ్రీనివాస్ ఎస్.సి.కె.ఎస్ బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి దుంపల రంజితన కుమార్ సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడతూ తెలంగాణలో అతి పెద్ద రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో నేడు సుమారు 25వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తిలో, సింగరేణి సాధిస్తున్న లాబాలలో. సంస్థ అభివృద్ధి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ, కష్టం ఉన్నాయి. ఈ రోజు కాంట్రాక్ట్ కార్మికులు లేకుంటే సింగరేణి ఒక్క రోజు కూడా నడవలేని పరిస్థితి సింగరేణి లాభాలకు మూలమైన పోరాటాలు చేస్తూ చివరకు 2022 సెప్టంబర్‌లో 18 రోజుల సమ్మె చేస్తే దిగి వచ్చిన యాజమాన్యం లేబర్ అధికారుల సమక్షంలో 12 డిమాండ్లపై అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. పూర్తిస్థాయిలో నేటి వరకు అగ్రిమెంట్‌ను అమలు చేయకుండా తాత్సారం జరుగుతుంది. అలాగే 73 షెడ్యూల్ పిరశ్రమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనేక పోరాటాల ఫలితంగా ఐదు జీవోలను విడుదల చేసి, నేటికి గెజిట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 22ను 2021 జూన్‌లో విడుదల చేయకుండా కార్పొరేట్‌ల కొమ్ము కాస్తుంది. ఇప్పుడు కార్మికులు పొందుతున్న వేతనాలు సైతం ఉమ్మడి ఆంధ్రప్రదేష్ ఉన్నప్పటి జీవోల ప్రకాంరగానే అమలవుతుంది. పోరాడి సాధించుకున్న బంగారు తెలంగాణతో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుని బతుకు మాత్రం ఆగమైనాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే జీవో నెంబర్ 22 విడుదల చేసిందో దాన్ని వెంటనే గెజిట్ చేయకుంటే రేపు రాబోయే రోజుల్లో పాలకులు ఎవరిని కూడా కార్మికుల అడ్డాల్లోకి గాని వారి నివాస ప్రాంతాలలోకి గాని రాకుండా కార్మికుల అడ్డాల్లోకి గాని వారి నివాస ప్రాంతాలలోని రాకుండా కార్మికులే అడ్డుకుంటారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టు మహేందర్ డివిజన్ కార్యదర్శి, కట్ల కళ ఏరియా కార్యదర్శి, పెద్ద లచ్చన్న ఆర్కెపి ఏరియా కార్యదర్శి, అందాల సమ్మయ్య, మద్దతుగా కె. ప్రేమ్‌కుమార్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆయా ఏరియా నుంచి కార్మికులు పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణాలకు విరాళాలు అందిస్తున్న మాజీ ఉపసర్పంచ్ ఎనగందుల సతీష్



**మందమర్రి, ప్రభాతవార్త**

మందమర్రి మండల కేంద్రంలో చిర్రకుంట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎనగందుల సతీషన గ్రామ దేవత పోచమ్మ కొలువు కోసం తన వంతుగా 50 వేల రూపాయల విరాళాన్ని గ్రామ సర్పంచ్ కొమురయ్యకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమానికి అండగా ఉంటానని అదేవిధంగా చిర్రకుంట గ్రామంలో తన స్వంత డబ్బులతో దుర్గాదేవి ఆలయాన్ని నిర్మించడం జరిగిందని దుర్గామాత విగ్రహాన్ని కాశీ నుండి తెప్పించామని వచ్చే శ్రావణమాసంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని అన్నారు. అదేవిధంగా తన సమీప గ్రామం శంకరన పల్లెలో కూడా హనుమాన్ టెంపుల్ నిర్మాణానికి 25016 ఇవ్వడం జరిగిందని ఊర్లో జరిగే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకైనా తన వంతు సమాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప రాములు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కూర గ్రామంలో హెల్త్ మేళా




**జైనథ్, ప్రభాతవార్త:**

మండలంలోని కూర గ్రామంలో శుక్రవారం హెల్త్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కుటుంబ నియంత్రణ, అవగాహన కార్యక్రమం చేపట్టారు. అందులో టెంపరరీ, పర్మినెంట్ మెథడ్స్ గురించి చెప్పడం జరిగింది. అనంతరం ఫ్యామిలీ ప్లానింగ్ గురించి కూడా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్ పల్లవి, ఏఎన్ఎంఎస్ వెంకటమ్మ, పుష్పలత, ఆశా వర్కర్లు లక్ష్మీ, భోజమ్మ, మీనా విజయలక్ష్మీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దకర్మకు హాజరైన జడ్పీటీసీ చారులత రాథోడ్



**ఉట్నూర్, ప్రభాతవార్త:**

కొత్తపల్లి గ్రామం లింగాపూర్ మండలంలోని బానోత్ ఆత్మరావ్ తల్లి తేర్వి కార్యక్రమానికి ఉట్నూర్ జడ్పీటీసీ చారులత రాథోడ్ హాజరయ్యారు. వారి ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారితో పాటు జాదవ్ చంద్రకాంత్, పవార్ రవీందర్, ఆడే రవీందర్, బంకట్లాల్ చావన్, సంతోష్ ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వరూర్ సర్పంచ్ ధడంజే తుకారాం



**బేల, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే జోగురామన్నను ప్రశ్నిస్తున్న తీరు ఆదిలాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం ఆయన పడుతున్న తపన చేసి జనమే కాకుండా ప్రజా ప్రతినిధులు సైతం మేము నీవెంటే అంటూ చేయిలు కలుపుతున్నారు. బేల మండలంలో గడపగడపకు కాంగ్రెస్, పల్లెపల్లెకు కంది శ్రీనన్న కార్యక్రమంలో వరూర్ సర్పంచ్ భీఆర్ఎస్ ధడంజే తుకారాం కంది శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కంది శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో గ్రీన్ ఫ్రైడే కార్యక్రమం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణం హరితహారంలో భాగంగా గ్రీన్ ఫ్రైడే సందర్భంగా 12 వార్డు కాల్ టెక్స్ ఏరియాలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద మొక్కలు నాటడం జరిగింది. వర్షకాలం దృష్ట్యా ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువకుండా దోమలు వృద్ధి చెందకుండా, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని 24, 25 వ వార్డులలోని బస్తి ప్రజలకు అవగాహన కల్పించిన చైర్పర్సన్ జక్కుల శ్వేత -శ్రీధర్ బస్తీ దావాఖానను విజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.సమ్మయ్య, 12వ వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్, 24వ వార్డు కౌన్సిలర్ దామెర శ్రీనివాస్, 25వ వార్డు తుంగపెల్లి సుజాత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సంతోష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ సునీల్, హెల్త్ అసిస్టెంట్ రాజు, మెప్మా టిఎమ్‌సి దుర్గయ్య, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ డిసిసి అధ్యక్ష పదవి బీసీలకే ఇవ్వాలి

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ ఏఐసిసి కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, మాజీ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు దొడ్డికింది ముత్యంరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రస్తుతం నిర్మల్ జిల్లా డిసిసి పదవి ఖాళీగా ఉండడంతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్ష పదవిని ఎవరికి ఇవ్వాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని ఎవరికి ఇస్తే మళ్లీ నిర్మల్ జిల్లాలో పుంజుకుంటుంది అనే విషయంలో ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. అయితే ఇటీవల బి ఆర్ఎస్ పార్టీ నుంచి ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరడంతో ఈ అధ్యక్ష పదవి ఎవరికి ఇస్తారు అని ఎదురుచూస్తున్న ఈ సందర్భంలో నిర్మల్ జిల్లాలోని పలు బీసీ నాయకులు తమకిస్తే బాగుంటుందని భావిస్తున్నారు. గత దశాబ్దాలుగా కాంగ్రెస్‌లోనే ఉంటూ అనేక రకాలైన సేవలను అందిస్తున్నప్పటికీ బీసీ నాయ కులకు గుర్తించి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్ష పదవి ఇస్తే బాగుం టుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.



**డిసిసి పదవి రేసులో....**

అల్లూరి మల్లారెడ్డి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, కూచాడి శ్రీహరిరావు కాంగ్రెస్ నాయకులు, పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు బొంగు రాజు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి, అర్జుమన్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఆశిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. అయితే ఈరేసులోనే బొంగు రాజు కాంగ్రెస్ పార్టీలో 2007 నుంచి తన సేవలను కాంగ్రెస్ పార్టీకి వివిధ పదవుల్లో సేవలు అంది స్తున్నట్లు తెలుస్తుంది. అయితే బొంగు రాజు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా అధ్యక్ష పదవి బీసీకి ఇవ్వడం వలన నిర్మల్ జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో దాదాపు 62 శాతం బీసీలే ఉన్నందున పార్టీకి మరింత బలం వస్తుంది. అలాగే బీసీలు అధికంగా ఉన్నందున ఎక్కువ మొత్తం మీద బీసీల వైపు ముందు చూపుతారని నిర్మల్‌తోపాటు ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాలలో కూడా బీసీలు అధికంగా చేరే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.

## ఇందిరమ్మ క్విజ్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఖానాపూర్ నియోజక వర్గంలో ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ క్విజ్ పోటీల పోస్టర్‌ను సీఎల్పీ నాయ కులు భట్టి విక్ర మార్క ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా భట్టి విక్రమార్క మాట్లా డుతూ ఖానాపూర్ నియోజక వర్గ విద్యార్థిని విద్యార్థులకు ఇది చక్కని అవకాశమని, ఈ క్విజ్ పోటీల్లో అందరూ పాల్గొని తమ నైపుణ్యాంని ప్రదర్శించాలన్నారు. వినోద్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ క్విజ్ పోటీలు మండలాల వారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈపోటీలు రాత పరీక్ష పద్దతిలో కల్పించబడతాయని, గెలిచిన వారికి రూ.2లక్షల వరకు నగదు, ప్రోత్సాహక బహు మతులు అందజేస్తామని తెలిపారు. పోటీలు స్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పోటీల్లో జనరల్ నాలెడ్జ్‌కి సంబం ధించిన ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. సందేహాలకు సంప్ర దించాల్సిన ఫోన్ నెంబర్ 9550225677అని అన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆకలి కేకలు వినిపించవా..

### -టిడిపి చెన్నూర్ ఇంచార్జి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బి.సంజయ్ కుమార్

మందమర్రి, ప్రభాతవార్త



గత 9 రోజుల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలుగుదేశం పార్టీ చెన్నూర్ ఇంచార్జి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బి.సంజయ్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబబనందిని పర్మినెంట్ చేయాలని, స్వీపర్లకు కనీస వేతనం 15500/- కారోబార్ ఎలక్ట్రిషన్, డ్రైవర్, బిల్ కలెక్టర్లకు కనీస వేతనము 19500/- చెల్లించాలని అదేవిధంగా జీవో నెంబర్ 51 ని సవరించాలని, ఉద్యోగుల అందరికి ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు అమలు చేయాలని 8 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని ఉద్యోగుల అందరికి పిఎఫ్, ఈఎఫ్, గ్రాట్యూటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అదేవిధంగా ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని అక్రమ తొలగింపులు పనిలో కార్మికులను వేధింపులకు గురి చేయడం అరికట్టాలని అన్నారు. పది రోజులలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 50వేల మంది గ్రామపంచాయతా ఉద్యోగుల డిమాండ్లను పరిస్కరించకపోతే 119 నియోజకవర్గంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు నాయకులకు, గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వాసాల సంపత్,టిడిపి పట్టణ ఇంచార్జి ముల్కల లక్ష్మీరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు కరిడ తిరుపతి, వడ్నాల సత్యనారాయణ, మ ండల యువత నాయకులు ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ సంతోష్ ఫ్యామిలీ దాబాను ప్రారంభించిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని నటరాజ్ నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన నవీన్ సంతోష్ ఫ్యామిలీ దాబాను శుక్రవారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ రఫీలను మర్యాదపూర్వకంగా దాబా యాజమాన్యం వారిని ఘనంగా సన్మానించారు.


## చంద్రయాన్-3 విజయవంతం కావాలి

### మంచిర్యాల జెడ్.పి.బాలుర పాఠశాల విద్యార్థులు

మంచిర్యాల, ప్రభాతవార్త




శ్రీహరి కోట సతీష్ ధవన్ స్పేస్ సెంట షార్‌లో శుక్రవారం చంద్రయాన్ -3 బాహుబలి రాకెట్ ఎల్.వి.ఎం.3-ఎం.4ను రోదసిలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి గగణ విహారం చేసిన అరుదైన ఆనంద క్షణాలను జిల్లా పరిషత్ (బాలుర) సెంకడరీ పాఠవాల విద్యార్థులు ఉపాధ్యయుల మార్గదర్శనంలో ప్రత్యక్ష ప్రసారాన్ని ఆనందోత్సాహల మధ్యన వీక్షించారు. పాఠశాలలో ఇటీవల మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ప్రత్యేక డిజిటల్ బోర్డుపై దృశ్యాలను చూసేందుకు పాఠవాలలోని పలువురు విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవడానికి నింగిలోకి అడుగుపెట్టిన చంద్రయాన్-3 చూడటం ఎంతగానో ఆకట్టుకుంది, శ్రీహరి కోటలో మన భారత శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఆరుదైన ఈ సన్నివేశాలను ప్రత్యేక్షంగా చూస్తూ వెళ్తే ముందు విద్యార్థులు, ఉపాధ్యా యులు కేరింతల మధ్యన కర్తల ధనుల చేస్తూ విజయవంతంగా చంద్రుని చేరుకొని భారత శాస్త్రవేత్తల పరిశోధన విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుని వేణుగోపాల్, గుండేటి యెగేశ్వర్, ఎం. వెంకటేశ్వర్లు, బి. రాజమౌళి, స్వామి, శ్రీనివాస్ వర్మ, ఉదయ్, రంగ రాణి, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

### - ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందించే వృత్తి నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. పట్టణంలోని భాగ్యనగర్‌లో గల న్యాక్ కేంద్రంలో శుక్రవారం మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు బ్యాండ్ మేళాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణ పూర్తి చేస్తుకున్న మహిళల కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్ అశోక్, స్వామి, సంజయ్, న్యాక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులు కలెక్టర్‌కు వినతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ అసెంబ్లీలో ప్రకటించిన 13000 పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టెట్‌తో పాటే డీఎస్సీ నోటిఫికేషన్ తొందరగా విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా కల్టెర్ రాహుల్‌రాజ్‌కు ఉమ్మడి జిల్లా డీఎస్పీ అభ్యర్థులు వినతి పత్రం అందజేశారు.

## రైతు పూర్తి వివరాలు తీసుకొని రైతు బీమాలో నమోదు చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రైతు పూర్తి వివరాలు తీసుకొని రైతు బీమాలో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య కోరారు. తలమడుగు మండల కేంద్రంలో, సుంకిడి, బరంపూర్, ఝరి, చర్లపల్లి గ్రామాలలో రైతు బీమా నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం మండల వ్యవసాయాధికారి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య హాజరయ్యారు. గత సంవత్సరం నమోదు చేసిన రైతులు ఈసంవత్సరంలో జరిగే రెన్యూవల్‌లో వారి యొక్క వివరాలు అనగా రైతు పేరు, వారి తండ్రి పేరు, ఆదర్శ పుట్టిన తేదీ తండ్రి యొక్క ఆధార్ సంఖ్య, ఇతర వివరాలు మరొకసారి చేసుకొని రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహేందర్, ఏఈఓ సరిత సౌజన్య, రమేశ్, శ్రావ్యా పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండల కేంద్రంలోని అడెల్లి శ్రీ మహాపోచమ్మ అమ్మవారిని శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, అధ్యక్షులు కరిపె విలాస్, నాయకులు ఒడిసెల అర్జున్, సామ రాజేశ్వర్‌రెడ్డి, రాచకొండ సాగర్, ఒడిసెల అర్జున్, నూతుల భూపతిరెడ్డి, దొడ్డికింది ముత్యంరెడ్డి, సరికెల గంగన్న, తక్కల రమణరెడ్డి, తిరుమలచారి, తోట సత్యనారాయణ, హరీష్‌రెడ్డి, మార గంగారెడ్డి, అయ్యన్నగారి రాజేందర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.